## 3. ఇస్లాంను త్యజించుట :

*మహమ్మద్ బోధించిన మరియు చూపించిన తప్పడు సమర్పణను విడిచిపెడుతున్నాను.*
*మహమ్మద్ దేవుని దూత అను తప్పడు విశ్వాసమును నేను విడిచిపెడుతున్నాను.*

*ఖురాన్ దేవుని వాక్యము అనుటకు తిరస్కరిస్తున్నాను.*
*నేను షాహదాను దాని పఠనాన్ని (ఉచ్ఛరణ) విసర్జిస్తున్నాను.*
*యూదులు దేవుని ఉగ్రత క్రింద ఉన్నారు, క్రైస్తవులు మార్గము తప్పారు అన్న వాదనను నేను తిరస్కరిస్తున్నాను. అల్‌ఫతీహా* (Al kateef) *ను తిరస్కరిస్తున్నాను.*
*యూదులను ద్వేషించడం, వారు లేఖనములను కలుషితం చేసారన్న వాదనను నేను తిరస్కరించుచున్నాను.*

*దేవుడు యూదులను తిరస్కరించాడు అన్న వాదనను తిరస్కరిస్తున్నాను, మరియు అది ఒక అబద్ధమని ప్రకటించుచున్నాను.*
*ఖురాన్ ను పఠించటం మరియు నా జీవితంపై దాని యొక్క అధికారాన్ని తిరస్కరిస్తున్నాను.*
*మహమ్మద్ యొక్క మాదిరి జీవితం ఆధారంగా ఉన్న అన్ని తప్పడు ఆరాధనలను విడిచిపెడుతున్నాను.*

*నేను పుట్టినప్పడు నా పితరులు అంకితం చేసుకున్న ఇస్లాం పట్ల సమర్పణను విడిచిపెడుతున్నాను.*

*ప్రత్యేకముగా మహమ్మద్ మాదిరిని తిరస్కరించుచున్నాము. హింసను, అవమానమును, ద్వేషమును, నేరములను, మోసమును, ఆధిపత్యమును, బలత్కారమును, స్త్రీని దూషించుట, దొంగతనము, మరియు మహమ్మద్ చేసిన పాపములన్నింటిని తిరస్కరించుచున్నాము.*

*సిగ్గుకరమైన వాటిని విడిచిపెడుతున్నాను. యేసుక్రీస్తులో ఏ శిక్షావిధియు లేదు, యేసు క్రీస్తు రక్తము అన్ని అవమానములనుండి నన్ను శుద్ధి చేయును.*

ఇస్లాం కలుగజేసిన భయమును తిరస్కరిస్తున్నాను. ఇస్లాం వలన కలిగిన భయములన్నిటిని బట్టి దేవునిని క్షమించమని కోరుచున్నాము. మరియు అన్ని

విషయములలో ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియు మరియు నా దేవునిని నేను నమ్ముకొనుచున్నాను.

అల్లా యొక్క ప్రవక్తయైన మహమ్మద్‌ను వెంబడించుటలో చేసిన భక్తిహీనమైన కార్యములన్నిటిని క్షమించమని దేవునిని ప్రార్థించుచున్నాను.

యేసుక్రీస్తు మరల తిరిగి భూమి మీదకు వచ్చినప్పడు ప్రజలను మహమ్మద్ యొక్క షరియ చట్టమును వెంబడించమని బలవంతము చేస్తాడు అనే దైవ దూషణ మాటలను వ్యతిరేకిస్తున్నాను.
నేను క్రీస్తును మాత్రమే వెంబడించెదను.
క్రీస్తు దేవుని కుమారుడని, నా పాపముల కొరకు ఆయన సిలువలో మరణించాడని మరియు నా రక్షణ కొరకై మరణము నుండి పునరుత్థానుడయ్యాడని నేను
ఒప్పకొనుచున్నాను. క్రీస్తు యొక్క సిలువను బట్టి నేను దేవుని స్తుతించుచున్నాను. మరియు నా సిలువను ఎత్తికొని ఆయనను వెంబడించెదని కోరుచున్నాను.

క్రీస్తు అందరికి ప్రభువని ఒప్పకొనుచున్నాను. ఆయన భూమ్యాకాశములను ఏలును. ఆయన నా జీవితమునకు ప్రభువై యున్నాడు. ఆయన తిరిగి వచ్చినప్పడు మృతులకు మరియు జీవించుచున్నవారికి తీర్పు తీర్చును. నేను క్రీస్తును హత్తుకొని పరలోకంలో లేదా భూమిపై నేను రక్షింపబడుటకు వేరే నామము లేదని ప్రకటించుచున్నాను.

తండ్రియైన దేవుని నాకు నూతన హృదయము ఇవ్వమని కోరుచున్నాను. నేను చేయు పనిలో మరియు మాట్లాడే ప్రతి విషయంలో నన్ను నడిపించుటకు క్రీస్తు యొక్క హృదయము కలిగి యుండాలి అని వేడుకొనుచున్నాను.

*అన్ని తప్పడు ఆరాధనలను నేను తిరస్కరించుచున్నాను. మరియు నా దేహమును జీవముగల దేవుడైన తండ్రి, కుమార, మరియు పరిశుద్ధాత్మ ఆరాధనకు అంకితం చేస్తున్నాను.*